కలెక్టరు వారి క్యాంపు కార్యాలయం,
అనంతపురం

ఆర్.సి.నెం.149/2010 తేది : 20-08-2010

# "విద్యార్థి వికాసంలో విద్యార్థి భాగస్వామ్యం"

విద్యాభివృద్ధికి గైర్హాజరు పెద్ద అవరోధం. పాఠశాలలకు గైర్హాజరు కావడం ద్వారా విద్యార్థులు విద్యను పూర్తిగా అభ్యసించుటకు వీలుకాదు. పాఠాలు సరిగా అర్థం కాకపోవడమేకాక ఆలోచనా శక్తి, ప్రశ్నించే గుణాన్ని విద్యార్థులు కోల్పోతారు. చదువంటే భయం, ఆత్మన్యూనతాభావం పెరుగుతాయి. ఆరోగ్యం సరిగా లేదనో, కుటుంబ పరిస్థితులు మరియు పాఠశాల యొక్క వాతావరణం సరిగా లేదనో మరే ఇతర కారణాల వల్లనో విద్యార్థులు పాఠశాలలకు తరచూ గైర్హాజరు అవుతున్నారు.

నా యొక్క పాఠశాలల తనిఖీల వల్ల మరియు ఇతర పర్యటనల సందర్భంగా మన జిల్లాలో ఈ గైర్హాజరు శాతం 10 నుంచి 30 వరకు ఉందని తెలిసింది. విద్యార్థుల యొక్క అభ్యసన పఠనాశక్తిని పెంపొందించుటకు, తరగతి గదిలో ఏకాగ్రతతో పాఠాలు వినడం, సరిగ్గా చదవడం, వ్రాయడం మెరుగు పరచుటకు గాను మరియు గైర్హాజరు శాతాన్ని పూర్తిగా తగ్గించుటకుగాను అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల చేత క్రింద తెలిపిన కమిటీలను ఏర్పాటు చేయవలసినదిగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, అధ్యాపకులను కోరడమైనది.

ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఏదో ఒక కమిటిలో తప్పనిసరిగా ఉండేలా చూసి ప్రతి నెల ఒక కమిటీ నుండి మరొక కమిటీకి విద్యార్థులను మార్పుచేస్తూ ఒక విద్యాసంవత్సరంలో ప్రతి విద్యార్థి ప్రతి కమిటీలోనూ భాగస్వామ్యమయ్యేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

## 1) అటెండెన్స్ మానిటరింగ్ కమిటి :-

అటెండెన్స్ మానిటరింగ్ కమిటి లను ప్రతి తరగతి/ ప్రతి సెక్షను యందు 4/5 గురు విద్యార్థులతో వేయాలి. ఈ కమిటీ యందలి విద్యార్థులు తోటి విద్యార్థులు/ ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలకు సరిగా హాజరు కాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యార్థి మరియు వారి తల్లి తండ్రులతో చర్చించి సదరు విద్యార్థి పాఠశాలకు సక్రమముగా హాజరగునట్లు చూడాలి. విద్యార్థులందరికి పాఠశాలకు సక్రమముగా హాజరు కావలిసిన అవసరము తెలియచేసి, వారి తరగతి/సెక్షన్ నందు వందశాతము విద్యార్థులందరు హాజరు అగునట్లు చూడాలి. విద్యార్థులు వివిధ సమస్యలతో బడి మాని వేస్తారు. విద్యార్థుల సమస్యల పట్ల ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండి, గైర్హాజరగుచున్న విద్యార్థులకు వారికి అర్థమగునట్లు కౌన్సిలింగ్ చేయాలి.

హాజరు పట్టికలో విద్యార్థి పేరు దగ్గర వారి తల్లి, తండ్రుల సెల్ ఫోన్ నెంబర్లు వ్రాసి, విద్యార్థి పాఠశాలకు హాజరు కానపుడు వారి తల్లి తండ్రులకు తెలియచేసి, విద్యార్థి సక్రమముగా పాఠశాలకు హాజరు సగటులను చూడాలి.

అందరు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులతో సమావేశము ఏర్పాటు చేసి విద్యార్థులు గైర్హాజరగుట వలన కలుగు నష్టములు మరియు సక్రమముగా హాజరగుట వలన కలుగు లాభములు వివరముగా తెలియ చేసి విద్యార్థుల హాజరు వందశాతము ఉండునట్లు చూడాలి.

“అందరం రోజూ బడికి హాజరవుదాం” స్టిక్కర్‌లనుకాని గోడమీద వ్రాతలు కాని ప్రోత్సాహకరంగ వుంటాయి.

**2) <u>హైజినిక్ (పరిశుభ్రత) కమిటి :-</u>** ఈ కమిటి నందు ప్రతి తరగతి/సెక్షన్ నుండి 4 గురు విద్యార్థులను మరియు ఒక ఉపాధ్యాయుడును నియమించాలి. కమిటీ సభ్యులు విద్యార్థులకు అపరిశుభ్రత వలన వచ్చు రోగాలు, పరిశుభ్రంగా ఉండుట వలన రోగాలను ఎలా నివారించవచ్చు తదితర విషయాలను వివరముగా తెలియచేయాలి. ఈ కమిటీ సభ్యులు వారి తరగతి/ సెక్షను నందలి విద్యార్థులందరూ భోజనానికి వెళ్లు సమయములో దగ్గర ఉండి సబ్బుతో చేతులు కడుక్కొనునట్లు చేయాలి. ఈ విధానము విద్యార్థినిత్యజీవితములో అలవాటు చేసుకొనే విధంగా కృషి చేయాలి. చేతులు, కాళ్ళ వేళ్ళ గోర్లు తీసుకొనుట అలవాటు చేయాలి మరియు గోర్లను తీసుకోకపోవడం వలన గోర్లయందు మురికి చేరుకొని తద్వారా వచ్చు రోగాల గురించి తెలియచేయాలి. విద్యార్థులు త్రాగేనీరు పరిశుభ్రముగా ఉండునట్లు చూడాలి. అదేవిధముగా మల విసర్జన అనంతరము విద్యార్థులు చేతులు సబ్బుతో కడుక్కొనునట్లు అలవాటు చేసుకొనేలా చూడాలి. సబ్బును లేదా సబ్బు పౌడర్‌ను ఎవరుకొనాలి అనేదానిపై చర్చించి, వారానికొకరు కోనేలా ప్రోత్సహించాలి. అట్లు కడుక్కొననిచో కలుగు దుష్పలితములను వారికి తెలియచేయాలి. విద్యార్థులకు మరుగు దొడ్లు ఉపయోగించు విధానము, మల విసర్జన/ మూత్ర విసర్జన తరువాత విధిగా నీరు పోయిట, మరుగు దొడ్లు పరిశుభ్రంగా ఉంచుట తదితర విషయములను తెలియ చేయాలి. ఈ విషయములను విద్యార్థులందరు విధిగా పాటించేటట్లు చూడాలి.

“ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మేధస్సుకు అవకాశమెక్కువ” - స్టిక్కర్ లేదా గోడ మీద వ్రాత సూచించడమైనది.

**3) అకడమిక్ మానిటరింగ్ కమిటి :-** అందరూ బాగా చదువుకోవాలి. ప్రతి తరగతిలో కొందరు మాత్రం చాలా బాగా చదువుతున్నారు. కొందరు చాలా బాగా చదవటం లేదు బాగా చదివేవాళ్ళు, బాగా చదవని వాళ్ళ మధ్య స్నేహవాతావరణం పెంచాలి. ఈ కమిటి నందు ప్రతి తరగతి/సెక్షన్ నుండి 8-10 విద్యార్థులను నియమించాలి. బాగా చదువు విద్యార్థులతో మరియు బాగా చదవని విద్యార్థులతో ఈ కమిటీ ఏర్పాటు చేసి విద్యాభ్యాసము సక్రమంగా జరుగునట్లు ఉపాధ్యాయులు పర్యవేక్షించాలి. విద్యార్థులందరూ పాఠాలుశ్రద్ధగా వినునట్లు చెయాలి. ఇంతేకాక విద్యార్థులందరూ శ్రద్ధగా వినునట్లు చేయుటకు ఉపాధ్యాయులు శ్రద్ధవహించాలి. విద్యార్థులు ఏరోజు చెప్పిన పాఠాలను ఆరోజే చదువునట్లు చేయాలి. అంతేకాక తరగతులలో విషయాలు విద్యార్థులకు తెలియునట్లయితే వీరందరినీ వేరుచేసి వారిస్థాయిని గుర్తించి ఆ స్థాయిలో నేర్పాల్సిన అంశాలను అక్షరాలను నేర్పించుట, వ్రాయుట, చదువుట, గణితములో ఇతర అంశములను (అనగా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు మొ|| వి) నేర్పించాలి. ప్రతి పాఠము ఉపాధ్యాయుడు చెప్పిన తర్వాత అదే పాఠమును విద్యార్థితో ఇతర విద్యార్థులకు బోధించుటకు చర్య తీసుకొవాలి. ర్యాండమ్ పద్ధతి ద్వారా (లాటరీ ద్వారా) ఎవరు ఎన్నికయితే వారిని పాఠం చెప్పడానికి ప్రోత్సహించాలి. మొదట్లో తరగతిలో బాగా చదివే 10% విద్యార్థుల సమూహం నుండి లాటరీ తీయాలి. రాను రాను అందరూ పాల్గొనేలా చేయాలి. విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినునట్లు చెయాలి. విద్యార్థుల యొక్క మెంటల్ ప్రజన్స్ (మానసిక ఉపస్థితి) అనేది ముఖ్యము. రిటైరయిన ఆసక్తిగల, పాఠాలు చెప్పదగిన ఉపాధ్యాయులను గుర్తించి వారి సేవలను కూడ ఉపయోగించుకోవచ్చు.

**4) ఆట, పాటలు మరియు కల్చరల్ కమిటి :-** పాఠశాలలో ఉన్న విద్యార్థులతో కల్చరల్ కమిటిని ఏర్పాటు చేసి కళల పట్ల అవగాహన కలిగించడమే కాకుండా వివిధ సందర్భాలలో పిల్లల చేతనే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలి. విద్యార్థులందరినీ పై కమిటీలో సభ్యులుగా ఉండేటట్లు చేయాలి. అందరు విద్యార్థులతో ఆట, పాటల కమిటీలను ఏర్పాటు చేసి ఆటల పోటీలను నిర్వహించాలి. దీనిలో గెలపొందిన విద్యార్థులకు చిన్న చిన్న బహుమతులు కూడా ఇవ్వాలి.

**5) సైన్స్ కమిటి :-** ఈ కమిటి నందు ప్రతి తరగతి/సెక్షన్ నుండి 4 గురు విద్యార్థులను మరియు ఒక ఉపాధ్యాయుడును నియమించాలి. బాగా చదువు విద్యార్థులతో మరియు బాగా చదవని విద్యార్థులతొ కలిపి ఈ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల కు సైన్స్ విషయముల యందు పరిజ్ఞాణంకల్పించాలి. చిన్న ప్రయోగములద్వారా మూడనమ్మకముల గురించి తెలియజేయాలి. పాఠశాలయందలి సైన్స్ పరికరములను (మైక్రోస్కోప్, యాసిడ్స్ (ఆమ్లములు, క్షారములు) మొ|| పరికరములను తప్పని సరిగా ఉపయోగించాలి. వివిధ సైన్స్ విషయములకు సంబంధించి చార్ట్ లను విద్యార్థుల ద్వారా తయారు చేయించి వాటిని తయారు చేసిన విద్యార్థులు ఇతర విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

పాఠశాల యందలి విద్యార్థులందరు విద్యా సంవత్సరములో తప్పని సరిగా ఒకసారి జిల్లా సైన్స్ సెంటర్ ను సందర్శించే విధముగా తగు చర్య తీసుకోవాలి. సైన్స్ విహారయాత్ర (మోక్షగుండం విశ్వేశ్వరయున మ్యూజియం, బిర్లా సైన్స్ సెంటరీ, రీజినల్ సైన్స్ సెంటర్, తిరుపతి, శ్రీహరికోటలోని సెట్ లైట్ లాచింగ్ సెంటర్ మొదలగునవి) ఏర్పాటు చేస్తే బాగుంటుంది. నేర్చుకొచ్చిన అంశాలపై ఒక వర్క్షాప్ గాని, క్విజ్ గాని, సెమినార్ కాని నిర్వహిస్తే బాగుంటుంది.

**6) క్రమ శిక్షణా మరియు నైతిక విలువలు (ఎథిక్స్) కమిటి :-** ఈ కమిటి నందు ప్రతి తరగతి/సెక్షన్ నుండి 4 గురు విద్యార్థులను మరియు ఒక ఉపాధ్యాయుడును (పి.ఈ.టి.) నియమించాలి. విద్యార్థులందరికి క్రమశిక్షణ గురించి తెలిపి విద్యార్థులందరు క్రమశిక్షణ తో ఉండేటట్లు చేయాలి. కేవలం నిశ్శబ్దం పాటించడమే క్రమశిక్షణ కాదు. సందేహాలొస్తే స్నేహితులను కాని, ఉపాధ్యాయులను కాని అడిగి నేర్చుకొనేందుకు ప్రోత్సహించాలి. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించుటకు కృషి చేయాలి. ఇందుకు గాను గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రను విద్యార్థులకు తప్పనిసరిగా తెలియచేయాలి. ప్రపంచంలోని 100 గొప్ప వ్యక్తుల జీవిత చరిత్ర కలిగే వుండే పుస్తకాన్ని అందుబాటులో వుంచితే మంచిది.

**7) కౌన్సిలింగ్ :-** ప్రతి విద్యార్థికి ఎన్నో మానసిక, విద్యాపరమైన, సాంఘిక, సాంస్కృతిక పరమైన ఎన్నో సందేహాలు, అపోహలు, భయాలు ఉండే అవకాశముంది. వాటన్నింటిని పోడగొట్టాలంటే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని 'కౌన్సిలర్' గా నామినేట్ చేయాలి. పిల్లలు తమకు ఏ సమస్య పరిష్కారినికైనా ఆ కౌన్సిలర్ని అప్రోచ్ అయ్యేలా ప్రోత్సాహక వాతావరణం కలిగించాలి.

ఇవన్ని కమిటీల ముఖ్య పుద్దేశ్యం విద్యార్థులను వారి భవిష్యత్తు తీర్చి దిద్దడంలో వారినే మొదటి నుండి భాగస్వాములను చేస్తే బాగుంటుందని భావించడమే.

" మన వికాసంలో మన భాగస్వామ్యం" - స్టిక్కర్ లేదా గోడ మీద వ్రాత సూచించడమైనది.

పై కమిటీల యొక్క పనితీరు మెరుగు పడేలా ఎప్పటికప్పుడు సమీక్షించి వాటి నిర్వహణా బాధ్యతల్ని చిత్తశుద్ధితో పర్యవేక్షించడం, ఆ కమిటీలు సరిగా పని చేసే విధంగా చేయుడం ద్వారా గైర్హాజరు శాతం పూర్తిగా తగ్గి విద్యార్థుల పఠనాశక్తి, క్రమశిక్షణ మెరుగు పడటమేకాక వారి ఉజ్వల భవిషత్తుకు పునాది వేసిన వారమవుతాము. ఈ కమిటీల ఏర్పాటు, నిర్వహణ విషయంలో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు తగు చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి.

ఈ కమిటీలు ఏర్పాటు చేసిన తర్వాత కమిటీలకు శిక్షణ కూడా యివ్వాలి.

ప్రతి విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి ఇంకా ఏమైన సూచనలు, సలహాలుంటె తెలియజేయువచ్చు. విద్యార్థుల సలహాలు స్వీకరించడాన్ని ఆహ్వానించాలి.

**జిల్లా కలెక్టరు,**
**అనంతపురం.**

**టు**

జిల్లానందలి జిల్లా పరిషత్ / ప్రభుత్వ/ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరికి.

జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులకు తగు చర్యలకై.

ఉపవిద్యాశాఖాధికారి, అనంతపురం, గుత్తి, పెనుకొండ, ధర్మవరము వారికి తగు చర్యలకై

జిల్లా విద్యాశాఖాధికారి, అనంతపురం వారికి తగు చర్యలకై